# ఆర్ అండ్ ఆర్ అప్షన్ ఫారం అందజేతకు చివరి అవకాశం



**చింతూరు ఐ. టీ. డి. ఏ. పి. ఓ శుభం నొక్వాల్.**

**చింతూరు మే 14 ప్రభాత వార్త.** పోలవరం ప్రాజెక్ట్ పరిధిలోని చింతూరు మరియు కూనవరం మండలాలకు సంబంధించిన 1వ డ్రాఫ్ట్ మరియు 2వ డ్రాఫ్ట్ పథకాలలో ఉన్న గిరిజనేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల్లో ఎవరైనా ఇప్పటివరకు పునరావాసానికి సంబంధించి అప్షన్ ఫారమ్ సమర్పించ కుండా ఉండి ఉంటె గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలు శుక్రవారం సాయంత్రం లోపు తప్పనిసరిగా తమ అప్షన్ ఫారమ్ సమర్పించాలని చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ఒక ప్రకటన లో కోరారు. ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని తాడువాయి గ్రామంలో ప్లాట్లు ఎంపిక చేసుకున్న గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి త్వరలో లాటరీ విధానం ద్వారా ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు . ఈ నేపథ్యంలో 16.05.2026 నుండి అప్షన్ ఫారమ్‌ల స్వీకరణ ప్రక్రియ పూర్తిగా నిలిపివేస్తామని, ఇంకా అప్షన్ ఫారమ్ సమర్పించని 1వ మరియు 2వ డ్రాఫ్ట్ పథకాల గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే తమ అప్షన్ ఫారమ్‌ను సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.నిర్ణీత గడువు తరువాత ఎటువంటి అభ్యర్థనలు లేదా వినతులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా అప్షన్ ఇవ్వని గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ చింతూరు వారి నిర్ణయం మేరకు ప్రభుత్వ నిర్మాణ అప్షన్ కేటాయించబడుతుంది అని,అనంతరం వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలు లేదా మార్పుల అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోబడవు అని అన్నారు. సంబంధిత కుటుంబాలు ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని వెంటనే తమ అప్షన్ ఫారమ్ సమర్పించి పునరావాస ప్రక్రియలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.




తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం
శుక్రవారం 15 మే 2026
I


## ఆంధ్ర పేపర్‌లో కార్మికుల ఆందోళన ఉధృతి.

### అక్రమ లాకౌట్, సస్పెన్షన్లు ఎత్తివేయాలని బైక్ ర్యాలీ



**కడియం,మే 14 (ప్రభాతవార్త)** కడియం ఆంధ్ర పేపర్ లిమిటెడ్ యూనిట్‌లో కార్మికుల సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వేతన ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత 18 రోజులుగా కార్మికులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. యాజమాన్యం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ గురువారం కార్మికులు పేపర్ మిల్లు పరిధిలో గల గ్రామాలలో వివిధ పార్టీ నాయకులు కలిసి తమ గోడును వినిపించి, వారి మద్దతు కోరారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కడియం దేవి చౌక్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ, వేతన ఒప్పందం గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం ఇప్పటికీ కార్మికులతో చర్చలు పూర్తి చేసి వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 15 నుంచి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయకుండా, వేతనాలు పెంచకుండా, ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం ఇవ్వకుండా తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పర్మినెంట్ కార్మికుల వేతన ఒప్పందాన్ని కూడా చర్చల పేరుతో కాలయాపన చేస్తూ మూడు సంవత్సరాలుగా అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. దీర్ఘకాలంగా జీతాలు పెరగకపోవడంతో పెరిగిన నిత్యావసర ధరల భారం కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొంటున్న 59 మంది కాంట్రాక్ట్ కార్మికులను, వారి సమస్యల పరిష్కారం కోరుతూ లేఖ రాసిన 11 మంది పర్మినెంట్ కార్మికులను యాజమాన్యం సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్న సంస్థ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## వెలివేసారని తహసీల్దార్ కు ఫిర్యాదు.



**తాళ్లరేవు మే 14 (ప్రభాతవార్త)** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ తోటపేటకు చెందిన 43 కుటుంబాలను గ్రామ పెద్దలు వెలివేసారని ఆయా కుటుంబాలకు చెందిన పలువురు తాళ్ళరేవు తహసీల్దార్ పి.త్రినాధరావుకు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఒక స్థలం వివాదానికి సంబంధించి ఒక పక్షానికి చెందిన మమ్మల్ని మాత్రమే ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు పెయ్యల సత్యనారాయణ, ఊడా కనక రత్నం, జనిపల్లి బ్రహ్మయ్య, రేవు గోవరాజు, పెయ్యల అంబేద్కర్, ఊడా రాంబాబు, పెయ్యల శ్రీనివాసరావు, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, పెయ్యల నాగరాజు తదితరులు తహసిల్దార్ కు తెలిపారు. అనంతరం బాధితులు విలేకరులతో మాట్లాడారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మా కుటుంబాలను వ్యవసాయ పనిపాట్లకు సైతం వెళ్ళనివ్వడం లేదని వాపోయారు. మా పంట పొలాలకు వస్తున్న వరి కోత మిషన్లను సైతం అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహసిల్దార్, కోరంగి పోలీసులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

### వేదికలను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ:



**జగ్గంపేట, మే 14, (ప్రభాతవార్త )** రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఈనెల 18, 19 తేదీల్లో జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. రైతులతో ముఖాముఖి కావడానికి గుర్రంపాలెం రోడ్‌లోని తోలిగంటి ప్రభాకర్ రెడ్డి పామాయిల్ తోటలో నిర్వహించే కార్యక్రమం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే జ్యోతులేరు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. జగ్గంపేట ఆయిల్ పామ్ డిప్యూటీ మేనేజర్, క్లస్టర్ ఆఫీసర్ తమ్మారావుతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. బాలాజీ టైల్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న మీసాల తాతారావు లేఔట్‌లో జగ్గంపేట నియోజకవర్గ కార్యకర్తలతో లోకేష్ నిర్వహించే సమావేశ స్థలాన్ని కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, లోకేష్ పర్యటనకు ఎంపిక చేసిన ఈ రెండు ప్రదేశాలు అనువుగా ఉన్నాయి. ఇక్కడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్,ఎస్ వి ఎస్ అప్పలరాజు పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరావు పాండ్రంగి రాంబాబు దాపర్తి సీతారామయ్య పీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు బదిలీ



**రామచంద్రపురం మే 14 (ప్రభాతవార్త):** రామచంద్రపురం జూనియర్ సివిల్ జడ్జి మరియు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్గా బాధ్యతలు నిర్వహిస్తున్న వి.నాగేశ్వరరావు నాయక్ కొవ్వూరు కోర్టుకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లావరాజు మాట్లాడుతూ.. జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీస్ లో పలు సూచనలు చేయడం సీనియర్ న్యాయవాదుల ద్వారా వారికి అవకాశాలు కల్పించే విధంగా సివిల్ జడ్జి ప్రోత్సహించడం మర్చిపోలేమన్నారు.ఆయన చేసిన సేవలను పలువురు సీనియర్ న్యాయవాదులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎమ్.వెంకటేశ్వరరావు,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజం శారద,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు కార్యవర్గ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నిత్యాన్నదానం నకు విరాళం....



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే14,ప్రభాతవార్త.** అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది వేంచేసియున్న సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యాన్నదానము పట్ల భక్తులకు ప్రగాఢ విశ్వాసం నకు అమలాపురం వాస్తవ్యులు గోకరకొండ భాస్కరరావు, సూర్య వెంకటరత్నం దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 60,116 లు విరాళముగా సమర్పించియున్నారు.వారికి శ్రీ స్వామివారి దర్శనం, పూజలు నిర్వహించి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగవర ప్రసాదు ప్రసాద్ శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములను అందజేసినారు.

## కలెక్టర్ హరేందిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎంఏ సభ్యులు



**కాకినాడ రూరల్, మే 14 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ను ఐఎంఏ కాకినాడ అధ్యక్షులు డా. కాద వెంకటరమణ, కార్యదర్శి డా. ఎస్.సి.హెచ్.ఎస్. రామకృష్ణ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కాకినాడ ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డా. మోకా పవన్ కుమార్ , డా. కృష్ణవేణి , డా. ప్రశోభ్ కుమార్ తదితర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య సేవల అభివృద్ధి, అత్యవసర వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల స్థాయి సి పి ఆర్ శిక్షణ, ఆరోగ్య శిబిరాలు వంటి అంశాలలో జిల్లా పరిపాలనకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ సంపూర్ణ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఐఎంఏ వైద్యుల సేవలను అభినందిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణ కోసం, సామాజిక సేవలు అందించడమే ధ్యేయంగా ప్రజారోగ్య కార్యక్రమాలలో వైద్య వర్గాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.



## ఏడుగురాళ్లపల్లిలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి.

**చింతూరు మే 14 ప్రభాత వార్త.** చింతూరు మండలం ఏడుగురాళ్ల పల్లిలో విద్యుత్ షాక్ తగిలి వలిపిరి రెడ్డి నిరంజన్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఏడుగురాళ్లపల్లిలో తన సొంత షాపులో షార్ట్ సర్క్యూట్తో బుధవారం రాత్రి షాక్ తగిలింది. షాక్ తగిలిన వెంటనే ఏడుగురాళ్ల పల్లి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచానమా అనంతరం గురువారం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.నాలుగు నెలల క్రితం బతుకు దేరువు కోసం అత్త మరియు బామ్మర్ది వద్ద వచ్చి ఏడుగురాళ్ళపల్లిలో చిన్న కిరాణా షాప్ మరియు టిఫిన్ సెంటర్ తో పాటు వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు .అనుకోని ప్రమాదంలో నిరన్జన్ మృతి చెండటంతో ఆ కుటుంబం అనాధగా మిగిలింది.

## రంపచోడవరం ఎస్డిపిఓ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు

### 30 గ్రాముల బంగారం 1085 గ్రాముల వెండి రికవరీ




**రంపచోడవరం మే 14.ప్రభాతవార్త.** పోలవరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎస్డిపిఓ ఆధ్వర్యంలో రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి రంప రోడ్డు కొత్త పాకలో గ్రామ శివారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రంప గ్రామం వైపు నుండి మూడు మోటార్ సైకిల్ పై 11 మంది వస్తూ పోలీసుల తనిఖీలు చూసి వెనకకు తిప్పి పారిపోతుండగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. నలుగురు తప్పించుకుని పారిపోగా ఏడుగురిని పట్టుకుని వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, 24 కేజీల గంజాయి, 33 గ్రాముల బంగారం, 1085 గ్రాముల వెండి, సోనీ కెమెరా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కాకినాడ జిల్లా పెద్దాపురం పరిధిలో అనేక ద్విచక్ర వాహనాలు మరియు ఇంటి దొంగతనాలు చేసినట్లు పోలీసులు విచారణలో తెలిసింది అని తెలిపారు.

## యర్నగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, 16 మందికి గాయాలు





**దేవరపల్లి, మే 14 (ప్రభాతవార్త):** యర్నగూడెం సమీపంలోని జాతీయ రహదారి16 పై గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 16 మంది గాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు నుంచి గుంటూరుకు వెళ్తున్న శ్రీ వెంకటరమణ ట్రావెల్స్ బస్సు ను, నల్లజర్ల నుంచి దేవరపల్లి వైపు వస్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. టిప్పర్ లారీ డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్ దాటి అవతలి రోడ్డులోకి రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో బస్సు క్యాబిన్‌పై కూర్చున్న పనసలవలస గ్రామం, రాజాం మండలంకు చెందిన నారు సాయి అనిల్ కుమార్ (24), అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదంలో బస్సు డ్రైవర్లు ఇద్దరు, లారీ డ్రైవర్‌తో పాటు 13 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 14 మంది రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో, ఇద్దరు గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో ముగ్గురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మనోహర్ తెలిపారు.

## కళలకు పుట్టిల్లు రామవరం గ్రామం : ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి




**అనపర్తి మే 14 ( ప్రభాతవార్త)**తూర్పుగోదావరి జిల్లా రామవరంగ్రామంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 37వ జాతీయ స్థాయి సాంఘీక నాటికల పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి మహోన్నత స్థానం ఉందన్నారు.నాటక పరిషత్ వ్యవస్థాపకులు దివంగత మూలారెడ్డి రాజకీయంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, కళామతల్లి సేవలో కళారంగం అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. నాటక పరిషత్ కు జీవం పోసి చరిత్రలో నిలిచారని కొనియాడారు. విశిష్ట అతిథిలుగా పాల్గొన్న ఏపీ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ మూలారెడ్డి ఆశయాలకు అనుగుణంగా రామ కృష్ణారెడ్డి నాటక పరిషత్ ను నడిపించడం అభినందనీయం అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలియచేప్పే నాటక కళను పోసిస్తున్న పెద్దల కృషిని అభినందించారు. పలు తెలుగు,అ సంస్కృత పద్యాలను ఆలపించి సభికులను అలరించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కళలకు పుట్టిల్లు రామవరం అని రామవరం లో ప్రతి ఇంటికి ఒక కళాకారుడు ఉన్నాడనటంలో అతిశయోతి లేదన్నారు.తన తండ్రి మూలారెడ్డి ఆశయాలను నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. ప్రముఖ సాహితీ వేత్త ఆర్ డి విల్సన్ (శరత్ చంద్ర) జిల్లా టీడీపీ అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణచౌదరి, వేదిక పరిషత్ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు , ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి, టీడీపీ యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,ఒలేటి సూర్యనారాయణ, మానాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కర్రి రామారెడ్డి ని అతిదుల చేతులమీదుగా సత్కరించారు.

## వైభవంగా లక్ష్మీ నృసింహుని శాంతి కల్యాణం...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే14,ప్రభాతవార్త.**



సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో వైశాఖ బహుళ ద్వాదశి గురువారం ఆలయ ప్రధాన అర్చక పి శ్రీనివాసకీరణ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శాంతికల్యాణం నిర్వహించారు. ముఖ్య అర్చకులు పి శ్రీనివాసు పురోహిత్యంలో స్తానాచార్యులు రామ రంగాచార్యులు పర్యవేక్షణలో పుణ్యావాచనం, వాస్తు నవగ్రహ పూజలు, కన్యాదానం, తలంబ్రాలు, మంగళహారతితో 30 జంటలు కల్యాణం లో పాల్గొన్నారు. వారికి దేవాలయం వారు శేషావస్త్రాలు, వేదాశిర్వచనం, తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగ వర ప్రసాద్, పరివేక్షకులు విజయసారధి, అర్చక స్వాములు నృసింహచార్యులు, రాజేష్, సీతారాం, రవి లు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న'కు రికార్డ్ స్థాయిలో రూ.3.24కోట్లు హుండీ ఆదాయం...

### 73 గ్రాముల బంగారం . 1, కేజీ. 544 గ్రాముల వెండి

### డిప్యూటీ కమిషనర్, ఈఓ, నల్లం సూర్యచక్రధరరావు.





**ఆత్రేయపురం, మే ,14,(ప్రభాత వార్త).** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల.. వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి 50 రోజులకు ఆదాయం హుండీలు లెక్కించగా.. రూ 3,24,82,615 /కోట్లు ఆదాయం సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు లు తెలిపారు .బుధవారం హుండీల ఆదాయం లెక్కింపు నిర్వహించగా. పర్యవేక్షణా ధికారులుగా వి, సత్యనారాయణ అసిస్టెంట్ కమిషనర్, అమలాపురం కార్యనిర్వాహణాధికారి. ఎస్టి.పి.టి. శ్రీనివాస్, తనిఖీ అధికారి, పి.వి.వి. ఎస్. కామేశ్వరరావు కార్యనిర్వాహణాధికారి , ఎం. సత్యనారాయణ గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి, పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఈఓ చక్రధర్రావు మీడియా తో మాట్లాడుతూ స్వామివారికి రికార్డు స్థాయిలో ఆదాయం రావడం ఇదే మొదటిసారి అని తెలిపారు.50 రోజులకు ఆదాయం లెక్కించగా.. ఆలయ ప్రధాన హుండీల నుండి నగదు రూ.2,44,76,932/- లు, అన్నదానం రూ. 80,5,683/- మొత్తం రూ. 3,24,82,615/- సమకూరిందని అలాగే.. బంగారం 73 గ్రాములు, వెండి కేజీ. 544 గ్రాములు వచ్చిందని తెలిపారు. వీటితో పాటుగా.. 14 దేశాల కు చెంది 51 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయన్నారు. వీటితో పాటుగా.. 14 దేశాల కు చెంది 51 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సిహెచ్. రాంబాబు, ఎస్. నాగేశ్వరరావు, ఎస్. సరిత, సిహెచ్. సత్యనారాయణ, ఎం. త్రిమూర్తులు, గ్రామస్తులు పాల్గొన్నట్లు చక్రధరరావు తెలిపారు. సూపరింటెం డెంట్ పి. రాంబాబు,, సీనియర్ అసిస్టెంట్లు వర్మ, కుమార్, మనోజ్, జూనియర్ అసిస్టెంట్లు వై శ్రీను, వెంకటరాజు, నందీశ్వరుడు జి. వరప్రసాద్, నారాయణ, ఏపుగంటి వెంకటేష్, అర్చక స్వాములు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## లక్కవరం లో గిరిజన యువకుడి దారుణ హత్య.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన చింతూరు ఏ ఎస్ పి హేమంత్



**చింతూరు /మోతుగూడెం.** చింతూరు మండలం చదలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని లక్కవరం గ్రామానికి చెందిన మూట రమేష్ (32) అనే గిరిజనుడు బుధవారం రాత్రి దారుణ హత్యకు గురైనాడు. బుధవారం రాత్రి లక్కవరం గ్రామంలో అర్ధరాత్రి వరకు పెళ్లి వద్ద డి జె డాన్స్ సందడి నడిచింది. అక్కడే ఉన్న రమేష్ తెల్లవారే వరకు ఇంటికి చేరుకోలేదు. భర్త కోసం భార్య వెతికిన ఆచూకీ లభించలేదు.గురువారం ఉదయం లక్కవరం అంగన్ వాడి కేంద్రం వెనుక రమేష్ మృత దేహాన్ని గుర్తించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం చేరవేశారు. ఘటన స్థలాన్ని మోతు గూడెం ఎస్ ఐ హుస్సేన్, ఎస్. ఐ. సాధిక్ పరిశీలించి గ్రామస్తులను విచారించారు. ఘటన స్థలాన్ని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ సందర్శించి ఘటన స్థలాన్ని క్షు ణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ హత్య గా వింపబడ్డ రమేష్ గత ఏడాధి జరిగిన ఒక హత్య కేసులో ముద్దయిగా ఉన్నాడని, కేసును అన్ని కొనాల్లో పరిశీలించి నింధి తులను పట్టుకుంటా మని, క్లూఎస్ టీం తో నిధితులను గుర్తించటానికి సన్నాహాలు చేస్తున్నాట్టు ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్ కు భర్య తో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు న్నారు.













## దివ్యాంగుల సంక్షేమం ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**రాజమండ్రి రూరల్ ,మే 14(ప్రభాత వార్త)** దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కాకినాడలో నిర్వహించే ధర్నా కార్యక్రమంఓ విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్ తెలిపారు దివ్యాంగుల హక్కుల వేదిక తరపున అనేకమార్లు దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రాలు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి అందించిన. వాటిని బుట్ట దాఖలు చేస్తున్నారని. ఎటువంటి సమస్యల గురించి వినతి పత్రాలు అందించిన. దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం వారు. పట్టించుకోవడంలేదని అందుకు నిరసనగా ఈనెల 15వ తారీఖున ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం కాకినాడ. సామ మూర్తి నగర్ లో. శుక్రవారం ఉదయం 11 గంటలకు. ధర్నా కార్యక్రమం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో దివ్యాంగులంతా పాల్గొని విజయవంతం చేయాలని ముత్యాల పోసి కుమార్ కోరారు.

## దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే యనమల దివ్య



**తుని, మే 14,( ప్రభాతవార్త )** కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తుని మండలం తేటగుంట ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గురువారం తుని మండల టిడిపి అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి పాల్గొని విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు స్కూటీ లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు చక్రాలు కలిగిన ఒక్కో స్కూటీ లక్ష 20 వేల రూపాయలు విలువచేసే 9 స్కూటీలను నియోజకవర్గంలోని 9 మంది దివ్యాంగులకు అందించడం జరిగిందన్నారు. దివ్యాంగుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన తరగతులలో విద్యార్థులకు వివిధ అంశాలు పైశిక్షణ.



**ఆత్రేయపురం, మే,14,(ప్రభాత వార్త)** వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థుల పఠనాసక్తిని పెంచేందుకు సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎంతో దోహద పడతాయని పేరవరం శాఖ గ్రంథాలయాల అధికారులు టి. నమశ్శివాయ, శ్రీదేవి నిర్మల అన్నారు . పేరవరం, శాఖా గ్రంథాలయల నందు గురువారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా 14వరోజు కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. మేధో సంపత్తికి గ్రంథాలయల ఆవశ్యకత అవసరం అని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అయ్యా వెంకట రామయ్య అన్నారు. ఆయన విద్యార్థుల కోసం ఎంతో మక్కువ తో ముఖ్యఅతిధిగా విచ్చేసి విద్యార్థులకు వారు విక్రమ భేతల కదలను చదివించి నీతి కథలను వివరించారు. వివిధ అంశాలు పైన శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఆలపించారు. గోపాల కృష్ణ జీవన నైపుణ్యాలు, వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు పాఠకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ బిఆర్సీ సెంటర్ వద్ద పి.యం. డి. ఎస్. విత్తనాలు ఉండాలి



**రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో గురువారం ఏ. ఓ చక్రధర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా డి. పి. యం. రాబిన్ మాట్లాడుతూ ప్రతీ బి. ఆర్. సి కేంద్రాలు వద్ద 15 కిలోలు కిట్స్ పి. యం. డి. ఎస్. విత్తనాలు రైతులకు ఎకరానికి 15 కిలోలు వంతున అందుబాటులో ఉంచాలన్నారు. నిల్వ ఉండే కషాయాలు కూడా ఉండాలన్నారు. మండలంలో నాలుగు బి. ఆర్. సి కేంద్రాల బిల్లు పుస్తకాలు, రికార్డులను డి. పి. యం. రాబిన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ. చక్రధర్, యం. ఇ. ఓ అశోక్ కుమార్, బి. ఆర్ సి. ల నిర్వాహకులు కోసూరి అప్పలరాజు, సిద్ధా లోవరెడ్డి, కుంజం చిన్నారి, దబ్బా స్వరూపరాణి పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఘన సత్కారం.



**రౌతులపూడి, మే 14: (ప్రభా త వార్త)** ఇటీవలే విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 500 పై మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్, తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ఒక మనిషి అత్యున్నత శిఖరాలు చేరాలంటే అది చదువు ద్వారా సాధ్యమని ప్రతి ఒక్కరూ ఇంకా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోహించాలని సూర్య కిరణ్ అన్నారు. మండలంలోని ఆరు పాఠశాలలకు సంబంధించిన సుమారు 30 మంది విద్యార్థులను దుస్సాల్వాతో సన్మానం చేసి స్కూల్ బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ అందజేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి గాడి కొండబాబు రౌతులపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ సలీమ్, మండల ఉపాధ్యక్షుడు తంతపు రెడ్డి జయగంట, రాజవరం ఎంపీ యు పి స్కూల్ చైర్మన్ షేక్ షరీఫ్, తుని జోన్ ఆత్మ కమిటీ మెంబర్ పల్లా శ్రీను, శృంగవరం ఎంపీటీసీ గాది రాజబాబు మండల జనసేన నాయకులు పి వినోద్, బి నానాజీ, లంక బాబ్జి, మాదాసు శ్రీను, కొరుప్రోలు నానాజీ , ఎస్ అగ్రహారం జనసేన నాయకులు ఎలమంచిలి వెంకటరమణ శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి, ధర్మవరం పి ఏ సి ఎస్ చైర్మన్ దాసం శేషారావు, లింగంపర్తి పిఏసిఎస్ చైర్మన్ పెంటకోట మోహన్, మరియు రౌతులపూడి మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా వైసీపీ ఆందోళన.



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి.** అమలాపురం హైస్కూల్ సెంటర్ లో రొయ్యల ఫీడ్ ధరలు తగ్గించాలని,ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తొలగించాలని కోరుతూ వైసీపీ నాయకులు ఆందోళన చేశారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఆక్వాఫీడ్ , అధిక ధరలు పెంచడం వలన మరియు ధాన్యం కొనుగోలు పై ఇబ్బంది పడుతున్న రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలొ పాల్గొన్న నియోజకవర్గ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు,వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, నియోజకవర్గాల పరిశీలకులు, వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గిరిజన యువకుడ్ని హత్యచేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**మోతుగూడెం ప్రభాతవార్త మే:14.** చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న చదలవాడ గ్రామపంచాయతి లక్కవరం గ్రామములో మూట రమేష్ అనే వ్యక్తని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి చంపేసినట్లు పోలీసులు తెలిపరు. చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణ సూచనలతో మోతుగూడెం ఎస్సై అబ్దుల్ నస్సిర్ హుస్సైన్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెలివేసారని తహసీల్దార్ కు ఫిర్యాదు.

**తాళ్లరేవు మే 14 (ప్రభాతవార్త)-** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ తోటపేటకు చెందిన 43 కుటుంబాలను గ్రామ పెద్దలు వెలివేసారని ఆయా కుటుంబాలకు చెందిన పలువురు తాళ్ళరేవు తహసీల్దార్ పి.త్రినాధరావుకు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఒక స్థలం వివాదానికి సంబంధించి ఒక పక్షానికి చెందిన మమ్మల్ని మాత్రమే ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు పెయ్యల సత్యనారాయణ, ఊడా కనక రత్నం, జనిపల్లి బ్రహ్మయ్య, రేవు గోవరాజు, పెయ్యల అంబేద్కర్, ఊడా రాంబాబు, పెయ్యల శ్రీనివాసరావు, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, పెయ్యల నాగరాజు తదితరులు తహసిల్దార్ కు తెలిపారు. అనంతరం బాధితులు విలేకరులతో మాట్లాడారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మా కుటుంబాలను వ్యవసాయ పనిపాట్లకు సైతం వెళ్ళనివ్వడం లేదని వాపోయారు. మా పంట పొలాలకు వస్తున్న వరి కోత మిషన్లను సైతం అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహసిల్దార్, కోరంగి పోలీసులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సర్ ఆర్ధర్ కాటన్ సేవలు మరువలేనివి...ఎమ్మెల్యే దేవా



**మామిడికుదురు.మే14(ప్రభాతవార్త)** డెల్టా రూపశిల్పి సర్ ఆర్ధర్ కాటన్ సేవలు మరువలేనివని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు.మామిడికుదురు గేట్ సెంటర్లో సోసైటీ చైర్మన్ యీలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాటన్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడు భూములను,పంట పొలాలుగా మార్చి సస్యశ్యామలం చేసిన ఘనత సర్ ఆర్ధర్ కాటన్ మహాశయునికే దక్కుతుందన్నారు.మన రాజోలు దీవి రైతులతో పాటు ప్రతీ వ్యక్తి గుర్తుంచుకోవలసిన మహనీయుడు కాటన్ దొర అని కొనియాడారు. ఈ సందర్భంగా విగ్రహ దాత ఇంటి వెంకట నారాయణను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.భవానీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఈదరాడలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



**మామిడికుదురు.మే14(ప్రభాతవార్త)** మామిడికుదురు మండలం ఈదరాడలో మంగళవారం రాత్రి రెండు ఇళ్లల్లో చోరీ యత్నం జరిగింది.ఒక ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడంతో సామాన్లు చిందరవందరగా పాడేసి వెళ్లి పోయారు. మరొక ఇంట్లో బీరువాలో భద్రపరచిన వెండి సామాన్లు దొంగలించారు.ఈ చోరీలకు సంబందించి స్థానికులు,నగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుల విజయ శ్రీరాములు 20రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు.ఇంట్లో ఎవరూ లేని విషయం గమనించిన దొంగలు ఆఇంటి తాళాలు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ విషయం బుధవారం వెలుగు చూసింది. అయితే బాదితుడు గురువారం హైదరాబాద్ నుంచి వచ్చారు.అతని సమక్షంలోనే క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది.బీరువాను బద్దలు కొట్టి దానిలోని వెండి వస్తువులు అపహరించారు.బంగారం వస్తువులు ఉన్న లాకర్ ఓపెన్ కాలేదని చెబుతున్నారు.చోరీకి పాల్పడ్డ ఇంటికి దగ్గరలోనే ఉన్న విశ్రాంత ఉపాధ్యాయుడు యెనుముల భాస్కర రామ్మూర్తి ఇంటి తాళాలు కూడా బద్దలు కొట్టి చోరీకి ప్రయత్నం చేశారు.కానీ ఆఇంట్లో ఏవిధమైన వస్తువులు లభించక పోవడంతో సామాన్లు చెల్లా చెదురుగా విసిరేశారు. ఈ రెండింటిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నగరం ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు.

## రైతుల సమక్షంలో రీ సర్వే నిర్వహించాలి. జె.సి. అపూర్వ భరత్.

**తాళ్ళరేవు, మే 14 (ప్రభాతవార్త)-** రైతాంగం సమక్షంలోనే రీ సర్వే నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. పోలేకుర్రులో జరుగుతున్న భూముల రీ సర్వే ను గురువారం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం తాళ్లరేవు తహసీల్దారు కార్యాలయం సందర్శించి రీ సర్వే తర్వాత చేయాల్సిన విధివిధానాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఆర్డిఓ మల్లిబాబు, రీ సర్వే డి టి వీరబాబు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ త్రినాధరావు, డి. టి. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా దివ్యాంగులకు స్కూటీల పంపిణీ:



**జగ్గంపేట మే 14 (ప్రభాతవార్త )** దివ్యాంగుల జీవనోపాధికి, స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.గురువారం జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన 10 మంది విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం కేటాయించిన రూ. 1,20,000 విలువగలహీరో డెస్టిని స్కూటీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్కూటీలను అందజేసి, అనంతరం దివ్యాంగుల డ్రైవ్‌ను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా ప్రతి దివ్యాంగుడిని పేరుపేరున పలకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వారు ప్రస్తుతం ఏయే పనులు చేసుకుంటున్నారో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విని, ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈసందర్భంగా జ్యోతులనెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధి వంచితుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన కొనియాడారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ స్కూటీలు దివ్యాంగులకు రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసాన్ని, స్వావలంబనను పెంచుతాయని వారి కాళ్లపై వారు నిలబడలేకపోయినా ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి పొందుతూ జీవిస్తారని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పీలా మహేష్, దాపర్తి సీతారామయ్య, ముర సత్తిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలూరు లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



**ప్రత్తిపాడు మే 14 ప్రభాతవార్త:** మండలంలోని చింతలూరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పర్యటించారు. దీంతో గ్రామంలోనీ పెద్దల తో పాటు మైలపల్లి సత్యనారాయణ, రత్నం తదితరులు పర్వతకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని పరిస్థితులపై పర్వత నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైలపల్లి విశ్వాస్ రాజు, విజయ్ కుమారి ఇంటి వద్ద జరుగుతున్న వినయ్ కుమార్ జెస్సి జాయ్ వివాహ శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే పర్వత ఆశీర్వదించి అభినందించారు. అలాగే ఎం విశ్వాసరాజు ఇంటి వద్ద నిర్వహించిన శుభ కార్యక్రమంలో, ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ , గుడాల వెంకటరత్నం, సిఆర్పి ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్, ఊబ కృపవరం, జి సుందర్రావు, పాస్టర్లు ఎలేషా కాళీ, డి సాలెం రాజ్, ఎం నాని బాబు సామ్యూల్ కిరణ్, పెద్ద, జి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

### - రైతులకు పీఎండీఎస్ కిట్ల పంపిణీ



**కాట్రేనికోన, మే 14 (ప్రభాత వార్త):** భూసారాన్ని పెంచి, రసాయనాలు లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం అందించే లక్ష్యంతో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కాట్రేనికోన మండలం పల్లంకుర్రు ఐ.చెరువు వద్ద బుధవారం రైతులకు పీఎండీఎస్ కిట్లు పంపిణీ చేశారు. 2000 కేజీల నవధాన్యాలతో కూడిన 400 పీఎండీఎస్ కిట్లను రైతులకు అందజేశారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు. ఈ కిట్ల వాడకం వల్ల భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూసారం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, అడిషనల్ ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం సత్యనారాయణ, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, ఐసీఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో మురళీ రాజు పర్యటన..

### -పలు కుటుంబాలను పరామర్శించే ఆర్థిక సాయం

**ప్రత్తిపాడు మే 14 ప్రభాతవార్త:** మండలంలో ఒమ్మంగి గ్రామంలో నియోజకవర్గం వైసిపి నేత, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటించారు. గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలను ఆయన స్వయంగా పరామర్శించి, మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందజేశారు.ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉల్లిశెట్టి కామరాజును మురళిరాజు పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న వార రత్నం, నొక్కు నూకరాజులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ముగ్గురికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ పర్యటనలో వైసీపీ నాయకులు గంట గంగబాబు, ముమ్మిడి వీరబాబు, తోలేటి శేఖర్, గంట లచ్చబాబు, సుంకర తమ్మారావు, గంట చిట్టిబాబు, నార్లంక వెంకన్నబాబు, మిత్తన వీరబాబు, శైలు నాగేశ్వరరావు, బుర్రే సూరిబాబు, దారా నూకరాజు, దేశెట్టి శ్రీను, వానిగంటి నాగేశ్వరరావు, ఉలిశెట్టి బుజ్జి, సాధనల అర్జునుడు, చుక్కల శ్రీను, వారా బాలరాజు, చెవల వెంకన్న, ముమ్మిడి రాంబాబు, షేక్ సత్తిబాబు, వారా దాసు, బొల్లు నాగేశ్వరావు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో వైద్య సేవలు అభినందనీయం:

### -మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపిరాజు- రాచపల్లి వైద్యులు, సిబ్బందికి ఘన సన్మానం



**ప్రత్తిపాడు (ప్రభాతవార్త )** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తూ జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాల గుర్తింపు సాధించిన రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందాన్ని గురువారం ఘనంగా సన్మానించారు. అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్, మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపిరాజు పీహెచ్‌సీని వైద్యులు, సిబ్బంది సేవలను అభినందించారు.కేంద్ర ప్రభుత్వ బృందం నిర్వహించిన తనిఖీల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందినందుకు గాను వైద్యాధికారులు గీతాసుధ, ఉషశ్రీ లను గోపిరాజు శాలువాలతో సత్కరించి, పూలమాలలతో అభినందించారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్ అజయ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా బుద్ధరాజు గోపిరాజు మాట్లాడుతూ.. “గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాచపల్లి పీహెచ్‌సీ ఆదర్శంగా నిలిచింది. సిబ్బంది అందరూ సమష్టిగా, అంకితభావంతో పనిచేయడం వల్లే నేడు జాతీయ స్థాయిలో ఈ అరుదైన గౌరవం దక్కింది” అని పేర్కొన్నారు. వైద్య సేవలలో ఇంతటి ఘనత సాధించడం మండల ప్రజలందరికీ గర్వకారణమన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో బుద్ధరాజు రామకృష్ణ రాజు, దంతులూరి రామకృష్ణంరాజు, సారిపల్లి లోకేష్, కారే రామకృష్ణ, నారిపిరెడ్డి చక్రి, బత్తుల భాస్కర్, గళ్ళ తాతీలు, పెద్దిరెడ్డి బాబి, దేగల అర్జున బాబు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండతీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి.. డా. పావని



**రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త** ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్న రీత్యా అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ప్రజలకు అవగాహనను కల్పించారు. మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో గురువారం ప్రభుత్వ సంచార వైద్య శిభిరాన్ని నిర్వహించారు. డా. పావని 25 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని, నీటిని ఎక్కువగా త్రాగాలన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, హెచ్. వి. లు భూముల వెంకటరమణ, నీలాద్రి లక్ష్మి, ఏ. ఎన్. యం. లు రామలక్ష్మి, కన్నయ్యమ్మ, 104 డి. ఇ. ఓ. శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు, ఆశలు శశికళ, రాజులమ్మ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 6లో




# ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గుర్తించాలి



**యు.కొత్తపల్లి, మే 14(ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం గుర్తించాలని కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ అన్నారు. మండలంలోని మూలపేటలో గురువారం విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలు తెలిపి విద్యార్థుల నమోదు చేసారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాటికి 175 నమోదుతో మొత్తం 921చేరింది. మండల పరిషత్ పాఠశాలలో 30 నమోదు జరిగింది. డిసిసిబి కార్యదర్శి వెంకట్రావు, మండల విద్యాశాఖాధికార్లు బుర్రా వేణుగోపాల్, జి. పైడిరాజు ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీ నివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భజన కళాకారులకు సన్మానం...



**ప్రత్తిపాడు మే 14 ప్రభాతవార్త :** కళాకారులను సన్మానించడం అందరి బాధ్యత అని లంపకలోవ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు గంటా నాగేశ్వరరావు, చక్కపల్లి బూరయ్య లు అన్నారు. మండలంలోని లంపకలోవ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమంతుని ఆలయంలో బుధవారం నుండి గురువారం వరకు నిర్వహించిన 'ఏకాహం' భక్తిశ్రద్ధలతో ముగిసింది.?ప్రముఖ కళాకారుడు దొడ్డి భద్రం నేతృత్వంలోని భజన బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను అలరించాయి. 24 గంటల పాటు నిర్విరామంగా సాగిన ఈ భజన కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కళాకారులకు సత్కారం..ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, అద్భుత ప్రదర్శన ఇచ్చిన దొడ్డి భద్రం వారి బృందాన్ని ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కళాకారుల సేవలను కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంటా నాగేశ్వరరావు, చక్కపల్లి బూరయ్య, చక్కపల్లి మందేశ్వరరావు, సమ్మిటి కృష్ణ, బాదం రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు



**ఆలమూరు, మే 14, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు గుమ్మ రమ్యశ్రీ, ఎండ్లూరి ఫణికుమారిలు పిలుపునిచ్చారు. ఆలమూరు మండలం జొన్నాడలో బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంఈవోలు బి.అప్పాజీ, ఎ.రాజుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిపి నిర్వహించిన ర్యాలీనుద్దేశించి డీఈవో నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు రమ్యశ్రీ, ఫణికుమారిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతాలు సృష్టించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉత్తమ విద్యార్హతలతో కూడిన ఉపాధ్యాయులతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలల్లో సాగుతున్న విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలకు కొదవలేదని, తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పుతీసుకుని వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థుల ఇళ్లకు పాఠశాలల్లో అడ్మిషన్లు చేపట్టారు. ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో డీవైఈవో కడలి వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, సీఆర్ఎంటీలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామవరంలో ఘనంగా మూలారెడ్డి కళాపరిషత్ నాటికల పోటీలు ప్రారంభం

**అనపర్తి మే 14 (ప్రభాతవార్త )** తూర్పుగోదావరి జిల్లా రామవరంగ్రామంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 37వ జాతీయ స్థాయి సాంఘీక నాటికల పోటీలు గురువారం రాత్రి వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్. విశిష్ట అతిధిలుగాఏపీ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ,ప్రముఖ సాహితీ వేత్త ఆర్ డి విల్సన్ (శరత్ చంద్ర) జిల్లా టీడీపీ అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణచౌదరి, వేదిక పరిషత్ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు , ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి, టీడీపీ యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,ఒలేటి సూర్యనారాయణ, మానాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి. మే14,ప్రభాతవార్త.** ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అమలాపురం వారి ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం అమలాపురం ఆర్టీసీడిపో నందు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకై ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్నీ అమలాపురం డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఓ ప్రతిమాకుమారి, ఎస్ఎం ఏ వి ఎస్ నారాయణ, ఓపిఆర్ఎస్ ఎన్ వరహాల బాబు పాల్గొనగా ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు నంబూరి విశ్వనాథం,అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు (విస్సు ),కార్యదర్శి నూలు సూరిబాబు,కోశాధికారి శ్రీకాకోలపు రాంపండు తదితరులు వారి సేవలను అందించారు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకై మరికొద్ది రోజులు ఆర్టీసీ డిపో నందు మజ్జిగ చలివేంద్రంన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చేదెప్పుడో..



**రామచంద్రపురం మే 14 (ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ నేటి వరకు కొత్త పింఛన్ ఇస్తారని వృద్ధులు,దివ్యాంగులు,వితంతులు మరియు యాభై సంవత్సరాలు దాటిన బీసీ కులాలు వారు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ కొత్త పింఛన్ ఊసే లేదు అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఇప్పటి వరకూ కొత్త పింఛన్ దరఖాస్తులు కూడా స్వీకరించలేదు.కొంతమంది ఆశావాహులు జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు తమ దరఖాస్తులను అందజేస్తున్నారు, మరి కొంతమంది గ్రామ సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.అయితే ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ. యాభై సంవత్సరాలు దాటిన ప్రతీ బీసీ కి పింఛన్ ఇస్తానని చెప్పిన హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా కృషి చేయాలి



**రావులపాలెం, మే 14 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధన అందుతున్న నేపథ్యంలో బడి ఈడు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీలు పిలుపునిచ్చారు. గురువారం రావులపాలెం ఎంఈవో కార్యాలయ సమావేశ హాలులో ఎంఈవోలు ఆర్.నాగకుమార్, బి.శ్రీనివాసరాజుల ఆధ్వర్యంలో విద్యార్థుల చేరికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిశీలకులు గుమ్మ రమ్యశ్రీ, ఎండ్లూరి ఫణికుమారిలు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఈవో నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు తగ్గుముఖం పట్టడం వల్ల ఉపాధ్యాయ పోస్టులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయని, తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల చేరికల పెంపు కోసం ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పనిచేయాలన్నారు. కె.గంగవరం, రామచంద్రపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల ఎంఈవోలు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, ఐటీ సిబ్బందితో సమావేశం నిర్వహించి చేరికలపై సమీక్ష చేపట్టారు. రావులపాలెం మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థుల చేరికలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో డీఈవో పి.నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు గుమ్మ రమ్యశ్రీ, ఎండ్లూరి ఫణికుమారి, డీవైఈవో కడలి వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు, ఏఎల్ఎస్‌సీ కోఆర్డినేటర్ రమేష్‌బాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, జీసీడీవో రమాదేవి, సీఆర్ఎంటీలు ఎం.నాగరాజు, ఎం.రాజేంద్రప్రసాద్, ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రావులపాలెం, మే 14 (ప్రభాతవార్త) :** ట్రాక్టర్ ఢీకొని మోటారు సైకిల్ పై వెళుతున్న ఒక యువకుడు మృతి చెందిన సంఘటన రావులపాలెం లో చోటుచేసుకుంది. రావులపాలెం నుండి అమలాపురం వెళ్లే మార్గంలో గురువారం రాత్రి కొమరాజులంక వంతెన వద్ద వరికోత మిషన్ తో వెళుతున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఞూ39 =ళ 1524 గల మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, ఎవరికైనా తెలిస్తే వెంటనే రావులపాలెం పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై చంటి కోరారు.

# జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి



**యు.కొత్తపల్లి, మే 14(ప్రభాతవార్త) :** విద్యా వసతులు అన్నీ మెండుగా ఉన్న స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు రావు అక్షయ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు ఎస్వీఎల్ఎన్ శాస్త్రిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారన్నారు. కళాశాల అంశాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్థానికంగా కళాశాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ లు సానా నాగు, గంటా విజయ్ కుమార్, రామిశెట్టి రాంబాబు, రాసంశెట్టి లోవబాబు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో విషాదం పిడుగుపాటుకు గురై ఉపాధ్యాయుడు మృతి



**అడ్డతీగల, మే 14, ప్రభాతవార్త** అడ్డతీగల మండలం డి. రామారావు సెంటర్ సమీపంలో గురువారం చోటుచేసుకున్న మెరుపు దాడిలో ఒక ఉపాధ్యాయుడు దుర్మరణం చెందారు. స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రత్తిపాడులో విధి నిర్వహణమృతుడు సుమ్మర్ల సద్గుణ రావు, ప్రత్తిపాడు మండలంలోని ఒక పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో, ఆయన తన స్వగ్రామమైన అడ్డతీగలకు వచ్చారు.గురువారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఆ సమయంలో సద్గుణ రావు తన జీడిమామిడి తోటలో ఉండగా, అకస్మాత్తుగా ఆయనపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.విద్యావంతుడు, సౌమ్యుడైన సద్గుణ రావు మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సెలవుల్లో కుటుంబంతో గడపడానికి వచ్చి ఇలా అనంత లోకాలకు వెళ్లడం పట్ల కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఉరుములతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద, తోటల్లో ఉండకూడదని, సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

# పెద్దాపురం డివిజన్‌లో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



**పెద్దాపురం, మే 14 (ప్రభాత వార్త )** పెద్దాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని పెద్దాపురం, ప్రత్తిపాడు ఐ.సి.డి.యస్. ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలకు అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 2 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు 4 మంది అభ్యర్థులు హాజరుకాగా, 35 అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు గాను 114 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ?ఈ ఎంపిక ప్రక్రియలో పెద్దాపురం రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీధర్, జిల్లా మెడికల్ ఉ హెల్త్ అధికారి, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖాధికారి స్వయంగా పాల్గొని అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి, ముఖాముఖి నిర్వహించారు. వీరితో పాటు సంబంధిత ఐ.సి.డి.యస్. ప్రాజెక్టుల సి.డి.పి.ఓ.లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన ఈ ఇంటర్వ్యూల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేసి, త్వరలోనే నియామక ఉత్తర్వులు అందజేస్తామని అధికారులు వెల్లడించారు.

# చిన్నయ్యపాలెంలో ముగిసిన గంగాలమ్మ తల్లి పండుగ



**రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం. గ్రామంలో గంగాలమ్మ తల్లి పండుగ నాలుగు రోజులు పాటు గిరిజనులు ఐక్యంగా చేసుకోవడం జరిగింది. ప్రతీ ఏటా తొలకరి సాగుకు ముందు ఈ పండుగను చేస్తారు. మొదటి రోజు గ్రామ సరిహద్దులల్లో మహిళలు నీళ్ల బిందెల్లో పసుపు కలిపి నీటిని వారధిగా పోస్తారు. రాత్రి కోలాట, నందరాటతో జాగరణ చేస్తారు. రెండోరోజు అమ్మవారి ప్రతీ రూపంగా ఘటాన్ని గ్రామమంతా కోలాట, డప్పులుతో ఊరేగింపు చేస్తారు.. మూడో రోజు ఉదయం అమ్మవారి గుడి వద్ద పూజలు చేసి విత్తనాలు జల్లుతారు. పోతురాజుబాబును కూడా అదే రోజు రాత్రి ఘటంతో పాటు దర్శనానికి ఊరు మొత్తం ఊరేగిస్తారు. ఆ రాత్రంతా ప్రజలు కోలాటాలతో గంగాలమ్మ జాగారం చేసారు.. నాలుగో రోజు ఉదయం ఊరందరు కలిసి కోలాటాలతో, డప్పులతో సంబరాలు చేస్తూ అమ్మవారిని గుడి వద్దకు తీసుకుని వెళ్లి పూజలను చేసి మొక్కులను చెల్లించి భోజనాలను అక్కడే తయారు చేసి అమ్మవారికి, పోతురాజుబాబుకు నైవేద్యం పెట్టి తదుపరి అందరూ సహపంక్తి భోజనాలను చేశారు. గురువారంతో పండుగ ముగిసింది.

# వనుములమ్మ వారికి మొక్కు చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి మే 14 (ప్రభాతవార్త )**ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన



విజయం సాధించి నందుకు అనపర్తి సావరం వనుములమ్మ అమ్మ వారి ఆలయంలో అనపర్తి సావరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వనుశీ జనార్దన్ దంపతులు మొక్కుకున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గురువారం అమ్మ వారిని దర్శించుకుని 108 కొబ్బరికాయల మొక్కును చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మం డల,అనపర్తి టౌన్,అనపర్తి సావరం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవత కనక మహాలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవాలు.



**ఆత్రేయపురం, మే,14,(ప్రభాత వార్త).** ఆత్రేయపురంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగాయి.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన జాతర మహోత్సవాలలో గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.ఉదయం నుండి గ్రామంలోని ఆడపడుచులు అమ్మవారిని దర్శించుకుని చీర సారీ పసుపు కుంకుమ, చలిమిడి , పానకం లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# బాధితుడికి జడ్పీటిసి సాగర్ సాయం.



**తాళ్లరేవు మే 14 (ప్రభాతవార్త)-** ఇటీవల అనారోగ్యంతో లేవలేని స్థితిలో బాధపడుతున్న పోలేకుర్రు పంచాయతీ జైభీమ్ పేట గ్రామానికి చెందిన బండి నేరేళ్లు కుటుంబానికి జడ్పీటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ భరోసాగా నిలిచారు. ఈ మేరకు గురువారం నేరేళ్లు ఇంటికి వెళ్లి అతనిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక బియ్యం బస్తా, కొంత నగదు అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, యువకులు ఉన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps